పర్వతాలు

ఖండాల ఉపరితలం సమతలంగా లేదు. ఖండ భాగాల నిమ్నోన్నతాలను సముద్రమట్టం నుంచి కొలుస్తారు. ప్రపంచ నైసర్గిక స్వరూపం ప్రధానంగా పర్వతశ్రేణులు/కొండలు, పీఠభూములు లేదా సమతల మైదానాలు,హరివాణాల రూపంలో ఉంది. వీటిని ప్రాథమిక భూస్వరూపాలుగా పరిగణిస్తారు. నైసర్గిక స్వరూపం ఏర్పడటానికి పలక చలనం, విరూపకారక బలాలు ప్రధాన కారణాలు. ఈ రకంగా ఏర్పడిన ప్రాథమిక భూస్వరూపాల పైన వికోషీకరణ కారకాలైన నదులు, హిమనీనదాలు, పవనాలు, వేలాతరంగాలు పనిచేసి క్రమంగా శిథిలం చేస్తాయి.

ఆవిర్భావ ప్రక్రియననుసరించి పర్వతాలను నాలుగు రకా లుగా విభజించవచ్చు. అవి

- ముడుత పర్వతాలు
- భ్రంశ పర్వతాలు
- అవశేష పర్వతాలు
- అగ్ని పర్వతాలు

ఆవిర్భావ ప్రక్రియ, ఉనికి ఆధారంగా మూడు రకాల పీఠ భూములను గుర్తించవచ్చు. అవి

- గిరిపద పీఠభూములు
- పర్వత పరివేష్టిత పీఠభూములు
- ఖండాంతర పీఠభూములు

ఆవిర్భావ ప్రక్రియననుసరించి ప్రధానంగా రెండు రకాల మైదానాలను గుర్తించవచ్చు. అవి

- క్రమక్షయ మైదానాలు
- నిక్షేపిత మైదానాలు

ఎత్తయిన ఖండ భాగాల శిలలు శిథిలమై క్రమంగా క్రమ క్షయం చెందడంతో ఏర్పడిన మైదానాలను క్రమక్షయ మైదానా లుగా పేర్కొంటారు. వికోషీకరణ ప్రక్రియలో భాగంగా శిథిల మైన శిలా పదార్థం నిక్షేపించడంవల్ల ఏర్పడిన మైదానాలను నిక్షేపిత మైదానాలు అంటారు.

నమూనా ప్రశ్నలు

1. పర్వత పరివేష్టిత పీఠభూమికి ఉదాహరణ?
   ఎ) టిబెట్ పీఠభూమి బి) దక్కన్ పీఠభూమి
   సి) కొలంబియా పీఠభూమి డి) సైబీరియా
2. భారతదేశంలోని ఏ పీఠభూమిని గిరిపద పీఠభూమిగా పేర్కొనవచ్చు?
   ఎ) బుందేల్‌ఖండ్ పీఠభూమి బి) మాళ్వా పీఠభూమి
   సి) ఛోటానాగపూర్ పీఠభూమి డి) మైకాల పీఠభూమి
3. ఏ పర్వతశ్రేణులు యురేషియా ఖండంలోని నవీన ముడుత పర్వతశ్రేణిలో భాగం కాదు?
   ఎ) హిమాలయా పర్వతాలు బి) జాగ్రోస్ పర్వతాలు
   సి) కాకసస్ పర్వతాలు డి) తీన్‌షాన్ పర్వతాలు
4. నర్మద లోయను ఏ భూస్వరూపంగా పరిగణించవచ్చు?
   ఎ) ఉల్కాపాత లోయ బి) విదరణ లోయ
   సి) అగ్నిపర్వత లోయ డి) పైవేవీ కావు
5. ఉత్తర అమెరికాలోని మహా సరస్సుల ప్రాంతంలోని హరివాణం ఏ చర్య వల్ల ఏర్పడింది?
   ఎ) పవన బి) నదుల
   సి) హిమనీనద డి) వేలాతరంగ
6. సరైన జంటను గుర్తించండి.
   ఎ) హిమాలయాలు–భ్రంశ పర్వతాలు
   బి) యూరల్ పర్వతాలు–నవీన ముడుత పర్వతాలు
   సి) ఆరావళి పర్వతాలు–అవిశిష్ట పర్వతాలు
   డి) దక్కన్ పీఠభూమి–లావా పీఠభూమి
7. ''లోయస్'' మైదానాలు ఏ దేశంలో ఉన్నాయి?
   ఎ) చైనా బి) మంగోలియా
   సి) ఉజ్బెకిస్థాన్ డి) కజకిస్థాన్
8. లోయస్ మైదానాలు ఏ తరగతికి చెందిన భూస్వరూపాలు?
   ఎ) పవన క్రమక్షయ మైదానాలు
   బి) పవన నిక్షేపిత మైదానాలు
   సి) నదీ క్రమక్షయ మైదానాలు
   డి) నదీ నిక్షేపిత మైదానాలు
9. నల్ల సముద్రం–కాస్పియన్ సముద్రాల మధ్య విస్తరించి ఉన్న పర్వతశ్రేణులు?
   ఎ) కార్పాతియన్ పర్వతాలు బి) యూరల్ పర్వతాలు
   సి) కాకసస్ పర్వతాలు డి) హిందూకుష్ పర్వతాలు
10. ఏ పర్వతాలు ఐరోపా–ఆసియా ఖండాలకు సరిహద్దుగా విస్తరించి ఉన్నాయి?
    ఎ) ఆల్ప్స్ పర్వతాలు బి) తీన్‌షాన్ పర్వతాలు
    సి) అపలేబియన్ పర్వతాలు డి) యూరల్ పర్వతాలు
11. జతపరచండి.

a) అనతొలియా పీఠభూమి	1) ఆస్ట్రేలియా
b) ఒజార్క్ పీఠభూమి	2) నెదర్లాండ్స్
c) పోల్డర్స్ మైదానం	3) యూఎస్ఏ
d) నల్లార్ బార్ మైదానం	4) టర్కీ

	a	b	c	d
ఎ)	4	3	1	2
బి)	3	4	1	2
సి)	3	4	2	1
డి)	4	3	2	1

12. ప్రపంచ పై కప్పుగా ఏ ప్రాంతాన్ని పిలుస్తారు?
ఎ) బొలీవియా పీఠభూమి బి) అమెజాన్ బేసిన్
సి) సెరెంగట్టి ప్రాంతం డి) పామీర్ ప్రాంతం

13. ఎత్తయిన పర్వతశ్రేణులు లేని ఖండం?
ఎ) ఆసియా బి) దక్షిణ అమెరికా
సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా

14. ఏ ప్రాంతాన్ని 'మునిగిపోయిన ఖండం'గా పిలుస్తారు?
ఎ) అంటార్కిటికా బి) మృత సముద్రం
సి) కెర్గ్యులియన్ ఖండం డి) కాస్పియన్ సముద్రం

15. విదరణ లోయలు ఏ ప్రక్రియ వల్ల ఏర్పడతాయి?
ఎ) వళుల బి) భ్రంశ ప్రక్రియ
సి) అగ్నిపర్వత ప్రక్రియ డి) భూకంప ప్రక్రియ

16. ప్రపంచంలో అతిపెద్ద సరస్సు?
ఎ) కాస్పియన్ సముద్రం బి) సుపీరియర్ సరస్సు
సి) విక్టోరియా సరస్సు డి) బైకాల్ సరస్సు

17. కింది వాటిలో విదరణ దరిలో ఏర్పడిన సరస్సును గుర్తించండి?
ఎ) టాంగాన్యికా సరస్సు బి) మిచిగాన్ సరస్సు
సి) బైకాల్ సరస్సు డి) విక్టోరియా సరస్సు

18. ప్రపంచంలో అతి పెద్ద దీవి?
ఎ) బోర్నియో దీవి బి) మడగాస్కర్ దీవి
సి) గ్రీన్‌లాండ్ డి) న్యూగినియా

19. విస్కాన్ మానిఫ్ శిఖరం ఏ ఖండ భాగానికి చెందింది?
ఎ) ఐరోపా బి) ఆస్ట్రేలియా
సి) ఆఫ్రికా డి) అంటార్కిటికా

20. సముద్ర మట్టానికి 400 మీటర్ల దిగువన ఏర్పడిన మృత సముద్రం ఏయే దేశాల సరిహద్దులో ఉంది?
ఎ) జోర్డాన్-సిరియా బి) జోర్డాన్-ఇజ్రాయెల్
సి) ఇజ్రాయెల్-ఈజిప్ట్ డి) ఈజిప్ట్-జోర్డాన్

21. ఆఫ్రికాలో ఎత్తయిన పర్వత శిఖరమేది?
ఎ) ఖతారా బి) అకాన్ కాగువా
సి) కిలిమంజారో డి) డెమాలెండ్

22. కింది వాటిలో క్రియాశీలక అగ్ని పర్వతం కానిదేది?
1) సాంగే 2) మౌనాలోవా 3) సెయింట్ హీలెనెస్
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 2, 3 మాత్రమే డి) పైవేవీ కావు

23. ప్రపంచంలో ఎత్తయిన ఏంజెల్ జలపాతాలు ఏ దేశంలో ఉన్నాయి?
ఎ) దక్షిణ ఆఫ్రికా బి) వెనిజులా
సి) యూఎస్ఏ డి) నార్వే

24. కలహారి ఎడారి ఏ దేశంలో ఉంది?
ఎ) అంగోలా బి) జాంబియా
సి) దక్షిణాఫ్రికా డి) బోట్సువానా

25. విక్టోరియా సరస్సు ఏ దేశాల సరిహద్దులో ఉంది?
ఎ) కెన్యా-ఉగాండా-టాంజానియా
బి) టాంజానియా-కెన్యా-జైరే
సి) కెన్యా-టాంజానియా-ఉగాండా
డి) కెన్యా-ఉగాండా-సోమాలియా

26. యూఎస్ఏ-కెనడా అంతర్జాతీయ సరిహద్దు ఏ సరస్సుల ద్వారా వెళ్తుంది?
1) సుపీరియర్ సరస్సు 2) హ్యూంచ్ సరస్సు
3) ఈరీ సరస్సు 4) ఒంటారియో సరస్సు
ఎ) 1, 2 బి) 2, 3
సి) 1, 2, 3 డి) పైవన్నీ

27. ఉత్తర అమెరికాలో ఎత్తయిన పర్వత శిఖరం మెర్‌కిన్‌లీ ఏ పర్వతశ్రేణుల్లో ఉంది?
ఎ) కోస్ట్ పర్వతాలు బి) బ్రూక్స్ పర్వతాలు
సి) రాకీ పర్వతాలు డి) అలాస్కా పర్వతాలు

28. ఉత్తర అమెరికా ఖండంలో లోతట్టు ప్రాంతం 'మృత లోయ', యూఎస్ఏ లో ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కాలిఫోర్నియా బి) ఉతా
సి) నెవాడా డి) అరిజోనా

29. గ్రీన్‌లాండ్ దీవి ఏ దేశ అధీనంలో ఉంది?
ఎ) ఐస్‌లాండ్ బి) డెన్మార్క్
సి) యూఎస్ఏ డి) కెనడా

30. ఆడమ్స్ వారధి ఏ దేశాలను విడదీస్తోంది?
ఎ) భారత్-శ్రీలంక బి) భారత్-నేపాల్
సి) భారత్-భూటాన్ డి) భారత్-బంగ్లాదేశ్

సమాధానాలు

1 ఎ	2 బి	3 డి	4 బి
5 సి	6 సి	7 ఎ	8 బి
9 సి	10 డి	11 డి	12 డి
13 సి	14 సి	15 బి	16 ఎ
17 సి	18 సి	19 డి	20 బి
21 సి	22 డి	23 బి	24 డి
25 ఎ	26 డి	27 డి	28 ఎ
29 బి	30 ఎ		